TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

27.12.14, TRC-CHARCHA:154 -

# "Meet With Sri BOINAPALLY VINODKUMAR, M.P., (TRS)"

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో 154వ చర్చ **"శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎంపి(టిఆర్ఎస్) గారితో ముఖాముఖి"** కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా

కేంద్ర ప్రభుత్వం విభజన చట్టాన్ని సవరణ చేస్తామని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ఎంఎల్‌సి సీట్లను 50 నుంచి 58 కి పెంచారు. దీనిని మేము వ్యతిరేకించటం లేదు. కానీ ముంపు మండలాల్లోని గ్రాడ్యుయేట్స్ ఎవరికి ఓటు వేయాలి అని ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపినపుడు మేము పార్లమెంటులో పెద్దఎత్తున నిరసన తెలిపాము. కానీ దీనిని ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చింది.

ఆర్డినెనన్స్ జారీకంటే ముందు రెండు రాష్ట్ర శాసన సభల్లో చర్చించి, అభిప్రాయాలను తెలపాల్సి ఉంటుంది. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిని పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించింది.

ఈ ఒక్క అంశమే కాకుండా షెడ్యూల్ నం. 1,2,6లో సవరణలు చేయాలి. దిగువ సీలేరులో హైడల్ ప్రాజెక్టు ద్వారా వచ్చే విద్యుత్‌లో 485 మెగావాట్లు కోల్పోయాము. దీనికి ప్రత్యామ్నాయమేమిటో కేంద్రం సూచించాలి.

విభజన అనంతరం ఎక్కడా కూడా ఆంధ్రా వారిపై దాడులు జరగలేదు. కాబట్టి గవర్నర్‌కు ఇచ్చిన శాంతి భద్రతల ప్రత్యేక అధికారాలను ఈ సవరణ ద్వారా తొలగించాలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే ఆర్టికల్ 94లో రెండు రాష్ట్రాలకు ఇవ్వాలని ఉంది కాబట్టి తెలంగాణకు కూడా ప్రత్యేక హోదా కల్పించాలి. దీనిపైన పార్లమెంటులో మేము పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పన్ను మినహాయింపు ఇస్తే తెలంగాణకు కూడా ఇవ్వాలని విభజన చట్టంలో రాసి ఉంది కాబట్టి ఇక్కడ కూడా అమలు చేయాలి.

మహబూబాబాద్ ఎంపి స్థానం ఇక్కడ ఉన్నా ముంపు గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లోకి చేరటం వలన ఆ పార్లమెంటు స్థానం ఏ నియోజక వర్గానికి చెందుతుందో స్పష్టత లేదు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ శ్రీ ఎం. వేదకుమార్, తడకమళ్ళ వివేక్, జీవన్ కుమార్, భరత్‌భూషణ్, వీరేశం, అనురాధ, డా।। ప్రభాకర్‌రావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రిసోర్స్ సెంటర్**